సమస్యలను పరిష్కరించాలి

జడ్సీకి ఎమ్మెల్యే మర్రి వినతి

జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,నవంబర్21: ప్రజలకు ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల డ్రైనేజీ ఔట్లెట్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. శ్రీదామ్ కాలనీ, మడికట్ల బస్తీ వరదముంపు సమస్యను పరిష్కరించాలని అన్నారు. అల్వాల్ సర్కిల్‌లో ఫైయర్ స్టేషన్(అగ్నిమాపక కేంద్రం)తో పాటు లైబ్రరీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పటికే పలుదఫాలుగా అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు పంపామని, వాటిని ఆమోదించి నిధులు విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, అనిల్‌కిశోర్, రమేష్, శరణ్‌గిరి, పవన్, ప్రశాంత్ రెడ్డి, సతీష్, సురేష్ పాల్గొన్నారు.

ఆర్‌యూబీని నిర్మించాలి

ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో నేరేడ్‌మెట్ రైల్వే గేట్ వద్ద తరచూ ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు పడుతున్నామని, ఆర్‌యూబీ నిర్మాణపనులు చేపట్టాలని ఎమ్మెల్యేకు నాయకులు. వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మర్రి మాట్లాడుతూ నేరేడ్‌మెట్ రైల్వే గేటు వద్ద ఆర్‌యూబీని నిర్మించడానికి ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయని అన్నారు. మొదట్లో ఆర్‌యూబీ వల్ల 178ఇండ్లను కూల్చాలని ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారని, అయితే నేనే స్వయంగా రైల్వే, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులతో స్వయంగా సర్వే చేయించి రైల్వే ప్రతిపాదనలో మార్పులు చేయడం వల్ల దాదాపు ఐదు ఇండ్లను పాక్షికంగా తొలగిస్తారని అన్నారు. కార్యక్రమంలో పరశురాంరెడ్డి, చందు, శ్రీనివాస్, సూరి, బాలకృష్ణ, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కులు అందజేత

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్‌కు చెందిన రమణయ్యకురూ.32,000,యాదయ్యకు రూ.24,000, వసం త లక్ష్మికి రూ.17,500 మంజూరైన ఎల్వోసీ చెక్కులను గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. కార్యక్ర మంలో నియోజకవర్గం ఇన్‌చార్జి పరశురాంరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తులసీసురేష్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్త, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభం

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, నవంబర్ 21: చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క వ్యర్థాల తొలగింపు పనులు సత్వరమే పూర్తిచేయాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం డివిజన్‌లోని హెచ్ఎంటీనగర్ పెద్దచెరువులో గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించగావాటిని తరలించే పనులను గురువారం కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో రామ్కి ఇన్‌చార్జి నవీన్‌రెడ్డి, నేతలు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న, భూపాల్‌రెడ్డి, మక్బూల్, ఆంజనేయులు, కాలనీవాసులు కోటేశ్వర్‌రావు, యాదగిరిరెడ్డి, నర్సింగ్‌రావు, కిరణ్, నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా భవనం అదనపు గదులకు శంకుస్థాపన

ఘట్‌కేసర్,నవంబర్21: పోచారం మున్సిపాలిటీ ఆర్‌జీకే లోని డ్వాక్రా భవనం ఆవరణలో నిర్మిస్తున్న అదనపు గదులకు చైర్మన్ బి.కొండల్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.15లక్షలతో ఈ అదనపు గదులను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మల్లాపూర్, నవంబర్ 21: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతామని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. ఆయన గురువారం డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

డ్రగ్స్ విక్రేత అరెస్టు

ఘట్‌కేసర్,నవంబర్21: డ్రగ్స్ అమ్ముతూ ఓ యువకుడు పోచారం పోలీసులకు పట్టుపడ్డ ఘటన గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ లక్ష్మీనర్సింహకాలనీలో నివాసం ఉండే పాండవుల మహేష్(19) ఆంధ్రప్రదేశ్‌లోని అరకు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి పోచారం పరిధిలోని పలు ప్రాంతాల్లో తెలిసిన వ్యక్తులకు విక్రయిస్తుండగా పోచారం పోలీసులు గురువారం పట్టుకొని విచారించి కోర్టుకు పంపారు. కేసు దర్యాప్తు జరుగుతుంది.

మహిళపై దాడి

మల్కాజిగిరి, నవంబర్ 21: మహిళపై కొందరు దాడి చేసిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. సాయిప్రియకాలనీకి చెందిన కళావతి ఇంటికి ఉదయం వచ్చిన మహేశ్వర్ శర్మ, శౌరీ శర్మ, రామచందర్ శర్మ, సిద్దేశ్వర్ శర్మతో పాటు మరి కొందరు వచ్చి ఇంట్లోని వస్తువులను బయటకు పడవేసి ఆమెపై దాడి చేశారు. కళావతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రాము.

శామీర్‌పేట, నవంబర్ 21: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, ఉమ్మడి శామీర్‌పేట మండల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు కర్కపట్ల రాము ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం ఉప్పర్‌పల్లిలోని ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్‌పల్లి మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి శంకరయ్యముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు రవీందర్‌ముదిరాజ్, రాంచందర్ ముదిరాజ్, మత్స్యకార్మిక సంఘం ఉపాధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, వల్లపు రాజుముదిరాజ్, కట్టెల బాలకృష్ణ ముదిరాజ్, ఆంజనేయులుముదిరాజ్, యాదగిరిముదిరాజ్, శ్రీనుముదిరాజ్, గణేశ్‌ముదిరాజ్, శ్రీకాంత్‌ముదిరాజ్, నర్సింహముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి, నవంబర్ 21: ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుషాయిగూడ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగరాజు, గడ్డల పాండు ముదిరాజ్‌లు పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ ముదిరాజ్ సంక్షేమ సంఘం కోశాధికారి సారా ప్రశాంత్ ఆధ్వర్యంలో గడగడపకు ముదిరాజ్ కుల బంధువుల జెండా కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రమేశ్, కనకయ్య, ప్రేమ్ ముదిరాజ్, రాజు, యాదగిరి, హరిబాబు, రవి, అంజనేయులు, మహేశ్, సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్

నేరేడ్‌మెట్ 21: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరానెహ్రూ నగర్ కాలనీలలో సుమారు 66 గల్లీలకు రూ.15 లక్షలతో చేపట్టిన మెట్ల ఆధునీకరణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్,మహిళా నాయకులు,కార్యకర్తలు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యకార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కాప్రా, నవంబర్ 21: జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాప్రాసర్కిల్ డిప్యూటీకమిషనర్‌కు కాప్రాసర్కిల్ పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు కూర్మన్న ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఏళ్లతరబడి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్నామని, తమను పర్మినెంటు చేయాలని, కార్మికులందరికీ తమ విధులు నిర్వహణకు అవసరమైన పనిముట్లు, పరికరాలను అందజేయాలని వారు కోరారు. డీసీ ఉన్నతాధికారుల సమావేశానికి వెళ్లడంతో డీఈఈ (ఎస్‌డబ్లుం)ప్రశాంత్‌కు వినతిపత్రం ఇచ్చారు.

ర్యాగింగ్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దు

మెడిసిటి మెడికల్ కళాశాలలోఅవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్ రూరల్, నవంబర్ 21: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్‌లో గల మెడిసిటి మెడికల్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ, కళాశాల అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కీసర: ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు డ్రగ్స్, సైబర్‌క్రైమ్స్, ర్యాగింగ్‌కు ఆమడదూరంలో ఉండాలని సీఐ వెంకటయ్య సూచించారు.

కీసరలోని శ్రద్ధ జూనియర్ కళాశాల, స్ఫూర్తి డిగ్రీ కళాశాల్లో గురువారం డ్రగ్స్, సైబర్ క్రైం, ర్యాగింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్, పాఠశాల చైర్మన్ మధర్ పాల్గొన్నారు.

ఓయూ వీసీని కలిసిన టీజీఓ ప్రతినిధులు

ఓయూ వీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

ఉప్పల్, నవంబర్ 21: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు గురువారం ఓయూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఓయూ ఉపకులపతిని ఘనంగా సత్కరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. డిప్యూటీ రిజిస్ట్రార్స్, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ల పదోన్నతుల ఫలితాలను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా గెజిటెడ్ ఆఫీసర్స్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షుడు ఎంబీ.కృష్ణయాదవ్, ప్రధాన కార్యదర్శి డా.జే.రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.బి.కుమార్‌ఉన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

మల్కాజిగిరి, నవబంబర్ 21: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం శ్రీనివాసనగర్‌లో కార్పొరేటర్ అధికారులతో కలిసి పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, ఏఈ అభిషేక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ సర్కిల్ శ్రీనివాసనగర్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి పాదయాత్రచేసి సమస్యలను తెలుసుకుంటున్న దృశ్యం

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

డివిజన్ పరిధిలోని శుభోదయనగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ శ్రీదేవి తదితరులు

చర్లపల్లి, నవంబర్ 21 : చర్లపల్లి డివిజన్‌లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని శుభోదయనగర్, సోనియాగాంధీనగర్ తదితర ప్రాంతాలలో ఆమె పర్యటించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని శుభోదయనగర్, సోనియాగాంధీ నగర్ తదితర ప్రాంతాలలో మంచినీటి సరఫరాలో హెచ్చుతగ్గులు వస్తున్నాయని, సమస్యను సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటి డైరక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, నాయకులు బత్తుల శ్రీకాంత్‌యాదవ్, గోపాల్‌యాదవ్, మల్లేశ్, బాల్‌నర్సింహ , రామకృష్ణలతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో పాలు పంచుకోవాలి

మేడ్చల్ రూరల్, నవంబర్ 21: విద్యార్థులు క్రీడల్లో పాలుపంచుకోవాలని మేడ్చల్ సీఐ సత్యనారాయణ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల18 నుంచి 20వ తేదీ వరకు మండలంలోని గౌడవెల్లి గ్రామంలోని కృషి హోం అనాథ పిల్లల ఆశ్రమంలో వార్షిక క్రీడోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఐ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కృషి హోం అసోసియేషన్ ప్రసిడెంట్ భాస్కర్ రావు, డైరెక్టర్ శామ్యూల్, శారద, సిబ్బంది రవికుమార్, వెంగళ్‌రావు, వెంకటేష్, భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం పరిశీలన

కాప్రా, నవంబర్ 21: ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని టీఎస్ఐఐసీ కాలనీలో ఉన్న కాప్రా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం భవనాన్ని ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) కమిషనర్ ప్రభాకర్ గురువారం పరిశీలించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్న (అద్దె)భవనం సముదాయంలో అనుమతులకు, నిబంధనలకు విరుద్ధంగా పలు షెడ్‌లు, నిర్మాణాలు చేపట్టారని, దీని వల్ల రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని దీనిపై సమగ్రంగా విచారణ జరుపాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని కొంతమంది ఫిర్యాదు చేయడంతో ఐలా కమిషనర్ సబ్‌రిజిస్ట్రార్ భవనాన్ని పరిశీలించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న అక్రమకట్టడాలపై పూర్తి వివరాలు సేకరిస్తామని, ఆపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎమ్మార్పీఎస్‌ను బలీయమైన శక్తిగా నిర్మిద్దాం

జవహర్‌నగర్, నవంబర్ 21: ఎమ్మార్పీఎస్‌ను బలీయమైన శక్తిగా నిర్మిద్దామని, ప్రతీ మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేద్దామని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని దళితభవన్‌లో వడ్డేపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల కోసం గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ కళామండలి అధ్యక్షుడు అశోక్, మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంత్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివ మాదిగ మాట్లాడుతూ జిల్లాలోని 15మండలల్లో ఇన్‌చారి, కో ఇన్‌చారిలను నియమించారు. కార్యక్రమంలో నాయకులు ప్రణయ్, సలోమి, స్వామి, సిద్ధులు, రామ్ చందర్, ఆనంద్, వేణు, రవి, నరేష్, అశ్విన్‌పాల్గొన్నారు.

మల్టీపర్పస్ కమ్యూనిటీహాల్‌ను నిర్మించాలి

కాప్రా,నవంబర్ 21: కాప్రాడివిజన్ గాంధీనగర్ కాలనీలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవ డానికి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ అవసరమని దాన్ని నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణిని కోరారు. గాంధీనగర్‌కాలనీ పర్యటనకు గురువారం విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజుకు స్థానిక కాలనీవాసులు వినతిపత్రాన్ని ఇచ్చారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి ఫోన్‌ను అప్పగిస్తున్న సీఐ వెంకటయ్య

కీసర, నవంబర్ 21: పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఘటనల కీసర పోలీసుస్టేషన్ పరిధిలో నెలకొంది. నాగారం మున్సిపాల్టీలోని ఆర్ఎల్‌నగర్‌లో నివాసం ఉండే అక్షయ్‌కుమార్ వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.ఈనెల 20న విధుల్లో భాగం గా మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో ఓలా ఆటోను బుక్ చేసుకొని ఇంటికొస్తుండగా తన మొబైల్‌ను ఆటోలో మరిచిపోయి ఇంట్లోకి వెళ్లాడు. తిరిగి అతను ఆటో వ్యక్తికి ఫోన్ చేయగా అతను లిఫ్ట్ చేయలేదు. అతను కీసర పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ వెంకటయ్య స్పందించి ఆటో డ్రైవర్‌కు పోలీసులు కాల్ చేయించగా అతను వచ్చి ఫోన్‌ను అక్షయ్‌కుమార్‌కు అప్పగించారు.

ఆర్టీఓ అధికారి పేరుతో వసూళ్లు

ఉప్పల్, నవంబర్ 21: ఆర్టీఓ అధికారి పేరుతో అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ ఆర్టీఓ అధికారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పల్ హనుమసాయినగర్‌కు చెందిన పాశం ప్రేమ్‌కుమార్‌రెడ్డి టింబర్ డిపోను నిర్వహిస్తుంటాడు. తనకు గతంలో ఎక్కువగా చలాన్లు వేశారని, తను కూడా ఇలాంటి పనిచేస్తే డబ్బులు సంపాదించవచ్చని, రశీదు పుస్తకాలు తయారు చేసుకొని వసూళ్లు చేస్తున్నాడు. రెండు నెలలుగా మేడిపల్లి, బోడుప్పల్, ఉప్పల్ ప్రాంతాల్లో వసూళ్లు పాల్పడుతున్నాడు.

ఈ క్రమంలో మోసాన్ని గుర్తించిన బాధితులు గురువారం పోలీసులకు విషయం తెలియజేయడంతో నకిలీ ఆర్టీఏ మోసం బయటపడింది. ఎక్కువగా నగదును తీసుకుంటూ, రశీదు పుస్తకాలలో రాయకుండా జాగ్రత్తలు తీసుకుంటూ మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ నేరాలను అరికట్టాలి

సైబర్ సెక్యూరిటీ డీసీపీ బాలాదేవిని జ్ఞాపికతో సత్కరిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

మేడ్చల్, నవంబరు 21 : ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని, వాటిని అరికట్టేందుకు తగిన పరిష్కారాలను కనుగోనాల్సిన అవసరం ఉందని సైబర్ క్రైం డీసీపీ బాలాదేవీ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న హ్యాక్అటాక్ 2.0 కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల బారిన పడి ఎంతో మంది అమాయక ప్రజలు మోసపోతున్నారన్నారు. జాబ్ ఇస్తామని, ఏటీఎం కార్డు లాక్ అయిందని, లాటరీ తగిలిందని, తమకు చెందిన వారి ఆపదలో ఉన్నారని తదితర కారణాలు చూపుతూ లక్షల రూపాయలు లూటీ చేస్తున్నారన్నారు. టెక్నాలజీ సమాజంలోని అన్ని రంగాల్లో ప్రభావవంతమైన పాత్ర పోషిస్తుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో కూడా నూతన ఆవిష్కరణతో అరికట్టాలని ఆమె కోరారు. హ్యాక్ అటాక్‌లో ఉత్తమ పరిష్కారాన్ని సూచించిన వారికి తగిన బహుమతిని ఇస్తామని, పోలీసు శాఖ ఉద్యోగం కూడా కల్పిస్తామని తెలిపారు. సైబర్ సెక్యూటీ ఏసీపీ చంద్రకాంత్, సీనియర్ మేనేజర్, ఎథికల్ హ్యాకర్ భానుమూర్తి సైబర్ నేరాలు, భద్రత అవగాహన కల్పించారు. విద్యార్థులు సాంకేతికత సాయంతో వాటిని పూర్తి స్థాయిలో అడ్డుకునేందుకు అవసరమైన పరిష్కారాలను కనుగోనాలని సూచించారు. కార్యక్రమంలో సుప్రజా టెక్నాలజీ సీటీవో నవీన్‌కుమార్ సైబర్ సెక్యూరిటీపై ఇచ్చిన సమస్యలపై అవగాహన కల్పించాలని, పరిష్కారాలను కనుగోనాలి సూచించారు. ఈ కార్యక్రమంలో 1000 విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడిగా నగేష్

జవహర్‌నగర్, నవంబర్ 21: ఎన్ఎఫ్‌వీ కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా రజక నాగరాజ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం నగేష్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మారావు ముదిరాజ్, కమిటీ సభ్యులు దశరథ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వీరస్వామి, రాములు, రవి, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 21: ఎదులాబాద్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా గుమ్మడి శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివకుమార్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా శ్రీనివాస్, సలహాదారులుగా నాగరాజు, లింగం ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, నవంబర్ 21 : విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని జేఎస్ఎన్‌కాలనీ, జీజీ కాలనీ, వీవీనగర్, విఘ్నాణపురి, శోభననగర్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ ఉండదని హబ్సిగూడ ఏఈ వి.గణేష్ తెలిపారు. అదేవిధంగా ఉప్పల్ పరిధిలోని ఉప్పల్ మాస్టర్ చెఫ్ లేన్, సర్వే ఆఫ్ ఇండియా క్వాటర్స్, కేవీస్కూల్, వెంకటేశ్వరకాలనీ, సూర్యనగర్, రాజానగర్, రాజ్యలక్ష్మిథియేటర్ లేన్, సుమిత్ర దవాఖాన లేన్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రామంతాపూర్ పరిధిలోని అయ్యప్పటెంపుల్, గోఖలేనగర్, ఇందిరానగర్, కామాక్షిపురం, లక్ష్మీనగర్, మార్కెండేయ,పోచమ్మ టెంపుల్, నెహ్రూనగర్, ప్రగతినగర్, రామంతాపూర్, ఆర్టీసీకాలనీ, సత్యనారాయణస్వామి టెంపుల్ లేన్ ప్రాంతాల్లో ఉదయం 10.30నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ కె.లావణ్య తెలిపారు.

నాగారంలో..

మేడ్చల్ కలెక్టరేట్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం చక్రీపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నాగారం సెక్షన్ విద్యుత్ ఏఈ రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం పట్టణ పరిధి 11 కేవీ విజయపురి కాలనీ ఫీడర్ పరిధిలోని విజయపురి కాలనీ, ఎస్‌వీ నగర్, బాపూజీ నగర్, రేణుక ఎల్లమ్మ కాలనీ, మామిళ్ళ నారాయణ కాలనీలలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఘట్‌కేసర్‌లో కులగణన అధికారులకు వివరాలు వెల్లడిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 21: కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని చైర్‌పర్సన్ పావని జంగయ్య ఇంటి వద్ద ప్రభుత్వం చేపట్టిన కుల గణన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అధికారులు గురువారం వివరాలు సేకరించారు. ప్రతి ఒక్కరు సర్వే అధికారులకు వివరాలు అందించి సహకరించాలన్నారు. ఎక్కడ పొరపాట్లు జరుగకుండా కచ్చితత్వంతో సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుల గణన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేతో బీసీలకు ప్రాధాన్యత

కుల గణన సమగ్ర కుటుంబ సర్వేతో బీసీలకు ప్రాధాన్యత లభించనుందని మేడ్చల్ బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఘనపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డిలు చెప్పారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ సాయిప్రగతినగర్‌లో జరుగుతున్న కుల గణన సమగ్ర కుటుంబ సర్వేను గురువారం వారు పరిశీలించారు.

అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం

16వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 21: అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రాజ్‌సుఖ్ నగర్ కాలనీలో రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం చంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ కృషి అభినందనీయం

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 21: జన విజ్ఞాన వేదిక మండలం కమిటీ ఆధ్వర్యంలో గురువారం చెకుముకి సైన్స్ సంబురాలు-2024 మండల స్థాయి పరీక్ష నాగారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. పరీక్షల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి వచ్చిన విద్యార్థులను అభినందిస్తూ, విజేతలందరికి ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,జేవీవీ రాష్ట్ర నాయకులు, చెకుముకి కన్వీనర్ ఆనంద్ కుమార్, నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు సివిల్ సర్వీసెస్ వైపు రావాలి



అకాడమీ రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్, మెంటర్ భవానీశంకర్

మేడ్చల్, నవంబరు 21 : ఇంజినీరింగ్ విద్యార్థులు సివిల్ సర్వీసెస్ వైపు రావాలని 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సివిల్ సర్వీసెస్ సాధనపై అవగాహన కల్పించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ సాధిస్తే సమాజానికి సేవల చేయవచ్చన్నారు. సివిల్ సర్వీసెస్ సాధించాలని ఎంతో మందికి ఉన్నా సరియైన శిక్షణ, మార్గదర్శనం లేఇన కారణంగా ముందుకు రాలేకపోతున్నారన్నారు. కార్యక్రమంలో చీఫ్ మెంటర్ భవానీ శంకర్, సీఎంఆర్ ఈసీ కార్యదర్శి శ్రీశైలం రెడ్డి, ప్రిన్సిపాల ఏఎస్ రెడ్డి డాక్టర్ లక్ష్మయ్య, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ హెడ్ డాక్టర్ విజయ్ కార్తీక్, గిరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కార్తీకదీపోత్సవం

కీసర, నవంబర్ 21: కార్తీకమాసోత్సవాల్లో భాగంగా కీసరగుట్టలో గురువారం సామూహిక కార్తీకదీపోత్సవం వేడుకలను నిర్వహించినట్లు కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్‌రెడ్డిలు తెలిపారు.